




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 30TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 209 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 30 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 209 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ ...

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక**

**మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి**

**31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం**

**గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం**

**సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ**

**హైదరాబాద్, అక్టోబర్29 :** (అక్షరం న్యూస్)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్

➤ 2వ పేజిలో..

### రహదారి నిర్మాణాల

# వద్ద క్యూఆర్ కోడ్

- పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన
- నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబర్29 :** (అక్షరం న్యూస్)
దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను ప్రవేశపెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరుచేసిన

➤ మిగతా 2వ పేజిలో..



## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి..
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం

**హైదరాబాద్, అక్టోబర్29 :**అక్షరం న్యూస్)
మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన

➤ మిగతా 2వ పేజిలో..

# అవసరమైతే తప్ప బయటకు రావొద్దు

- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క




**హైదరాబాద్, అక్టోబర్29 :** అక్షరం న్యూస్)
భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల

➤ మిగతా 2వ పేజిలో..

# తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

- ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ
- ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్29 : అక్షరం న్యూస్)
తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదర్భా ప్రాంతాలకు తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ,తెలంగాణ, విదర్భా, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈప్రమాదం పొచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలలైన నాందేడ్, హింగోలి, పర్భణీ. విదర్భా ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్ఢానా, అకొలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఎ÷-లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా



➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

### వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు

**వరంగల్,అక్టోబర్29 :** అక్షరం న్యూస్)
మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్‌ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్

➤ మిగతా 2వ పేజిలో..

## మరో 51మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్,అక్టోబర్29 :** (అక్షరం న్యూస్)
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్‌ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ ...

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక**

**మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి**

**31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం**

**గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం**

**సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ**

**హైదరాబాద్, అక్టోబర్29 :** (అక్షరం న్యూస్)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

## గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి

**పసిగట్టి అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు**

**న్యూఢిల్లీ, అక్టోబర్29 :** (అక్షరం న్యూస్)
గూఢచర్యానికి పాల్పడడమే గాకుండా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతోన్న 59 ఏళ్ల వ్యక్తిని దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అణు శాస్త్రవేత్తలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి పేరు మహమ్మద్ అదిల్ హుస్సైనీగా గుర్తించారు.. ఇంకా రెండుమూడు మారుపేర్లతో విదేశాల్లోని అణుశాస్త్రవేత్తలను పలుమార్లు సంప్రదించినట్లు, పాక్ సహా పలు దేశాలకు పర్యటించినట్లు వెల్లడించాయి. అతడు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడని అధికారులు అనుమానిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా అతడి నుంచి అసలు, నకిలీ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. దేశ భద్రతలో కీలకమైన సంస్థలకు సంబంధించిన ఐడీ కార్డులు కలిగిఉన్నట్లు గుర్తించారు. అతడి నెట్‌వర్క్ ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పుర్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోందని, అక్కడ నకిలీ ఐడీలు, పాస్‌పోర్టులను తయారుచేస్తున్నారని తెలిపారు. రష్యా అణుశాస్త్రవేత్త నుంచి డిజైన్‌ను ఇరాన్ శాస్త్రవేత్తకు విక్రయించినట్లు దర్యాప్తులో భాగంగా అదిల్ వెల్లడించినట్లు సమాచారం. అలా వచ్చిన సొమ్మును దుబాయ్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. అదిల్‌తో పాటు అతడి సోదరుడు అక్తర్ సున్నితమైన సమాచారాన్ని విక్రయించి, నకిలీ పత్రాల ద్వారా పలు దేశాలకు చెందిన పాస్‌పోర్టులు పొందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్తర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కేఫ్‌ను నడుపుతోన్న మరో అనుమాతుడిని అరెస్టు చేయగా.. నెట్‌వర్క్‌లో భాగమైన మిగిలినవారు పరారీలో ఉన్నారని పోలీసు అధికారి ప్రమోద్‌సింగ్ కుశ్వాహ మీడియాకు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్ ద్వారా ఎంతమందికి నకిలీ పాస్‌పోర్టులు అందాయనే దిశగా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

**మొదటిపేజీ తరువాయి..** ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.

# తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

**మొదటిపేజీ తరువాయి..** బ్రిడ్జి వద్ద వరద నీరు భారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. 'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. తెలంగాణ భూభాగంపై దీని ప్రభావం కొనసాగుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. ఒడిశాలోని మల్కన్‌గిరికి 130 కి.మీ దూరంలో ఉంది. ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడనుంది. దీని కారణంగా రాగల 12 గంటల్లో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో ఒకట్రెండు ప్రాంతాలకు ఆకస్మిక వరద హెచ్చరికలను విశాఖ వాతావరణ కేంద్రం జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

## అవసరమైతే తప్ప బయటకు రావొద్దు

**మొదటిపేజీ తరువాయి..** రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

## రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

**మొదటిపేజీ తరువాయి..** బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..**ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లు

**హైదరాబాద్, అక్టోబర్29 :** తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..

## తీరప్రాంతాలో విపరీతమైన ఈదురుగాలులు

**రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం**

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు**

**విశాఖపట్టణం, అక్టోబర్29 :** మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంథా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది.
రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహారా కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## రానున్న నాలుగురోజులు చాలా కీలకం

**ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్న మంత్రి సత్యకుమార్**

**అమరావతి, అక్టోబర్29 :** మొంథా తుఫాను దృష్ట్యా రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యా, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మొంథా తుఫానుతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పై నుంచి కింది స్థాయి అధికారుల వరకు సీఎం చంద్రబాబు నిరంతరం ముందస్తుగా అప్రమత్తం చేశారని వివరించారు. సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్‌లో కూర్చుని తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ.. అధికారులకి తగిన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా సీఎం చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పుకొచ్చారు. పెద్ద విపత్తు నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని ఉద్ఘాటించారు. సీఎం చర్యలతో ప్రజలు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సహకారం అందించారని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకోవడం ద్వారా తుఫాను విపత్తు నుంచి ఏపీని కాపాడారని నొక్కిచెప్పారు మంత్రి సత్యకుమార్ యాదవ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2555 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించి ప్రసవం కోసం వైద్యం అందించామని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రాంతాల్లో మందుల కొరత
లేకుండా వైద్యా, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్లోరినేషన్ చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో 671 అంబులెన్సులు, 885.. 104 సంచార వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు కాచి వడబోసిన నీటినే తాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం**

**అమరావతి, అక్టోబర్29 :** (అక్షరం న్యూస్)
తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మాద్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు.

# క్రీడలలో కార్మికులు జాగ్రత్తలు పాటించాలి

**-ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**

**- స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజి ని పరామర్శ**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 29 అక్షరం న్యూస్:**



సింగరేణి క్రీడాలలో కార్మికులు జాగ్రత్తలు పాటించాలని ఆర్జి-3 ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. అర్జీ-3 ఏరియా లో సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న క్రీడలలో ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజి కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కాలు విరగడం జరిగింది. వెంటనే ఆయనను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి సీఎంఓ తో మాట్లాడి అంజి కి మెరుగైన చికిత్స అందించేందుకు కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కి రిఫరల్ చేయించారు. బుధవారం కరీంనగర్ కి వెళ్లి అంజి ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలిపి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యజమాన్యాన్ని కలిసి మాట్లాడడం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికులు క్రీడల్లో పాల్గొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్యం కూడా ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి, జీఎం కమిటీ సభ్యుడు ఎల్లంకి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల దృష్ట్యా పంట కోత తాత్కాలికంగా వాయిదా వేయండి

**... మండల వ్యవసాయ అధికారీ అలివేణి**

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 అక్షరం న్యూస్**



వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు మొ%శీ%థా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ౖతు సోదరులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి అలివేణి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రస్తుతం పంటలు కోత దశకు చేరుకున్నా, వర్షాల కారణంగా తాత్కాలికంగా పంట కోత పనులను వాయిదా వేసుకోవాలి. పొలాల్లో వరద నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటకు పోయేలా మార్గాలు సరిచూడాలి. ఇప్పటికే వరి కట్టలు పడిపోయిన పొలాల్లో పంటను నిలువుగా కట్టలు కట్టి ఉంచితే వర్ష ప్రభావం నుండి పంటను రక్షించుకోవచ్చు" అని సూచించారు. రైతు సోదరులు ఈ సూచనలను పాటించి నష్టాలను తగ్గించుకోవాలని, తమ పంటలను సురక్షితంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

## పెద్దపల్లి మున్సిపల్‌కు మహర్దశ

**...పట్టణ అభివృద్ధికి రూ. 62.23 కోట్లు మంజూరు**

**..ప్రజల అండతో రానున్న రోజుల్లో మరిన్ని నిధులు: మరింత అభివృద్ధి**

**...ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 29 అక్షరం న్యూస్**



పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 732 ద్వారా రూ.62 కోట్ల23 లక్షలు మంజూరు అయినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వెల్లడించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యు ఐ డి ఎఫ్) ద్వారా ఇట్టి నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఇట్టి నిధులతో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఎనిమిది ప్యాకేజీల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ అమలు చేస్తున్నట్టు వివరించారు. రానున్న రోజుల్లో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కేంద్రమైనటువంటి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక సదుపాయాలను పెంచేందుకు శాయశక్తుల, సాధ్యమైనంత మేరకు కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అడిగిన వెంటనే నిధుల మంజూరు కి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేందుకు ప్రజల సహకరించాలని కోరారు. .

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు**

**లినవంబర్ 1 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**

**పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-29 అక్షరం న్యూస్**

గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

**స్కాలరుషిప్పులు విడుదల చేయాలని ఏబివిపి రాస్తారోకో**

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 29 అక్షరం న్యూస్**




పెండింగులో ఉన్న రూ.7వేల 5వందలకోట్ల ఫీజు రీయింబర్సుమెంటు స్కాలరుషిప్పులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆద్వర్యంలో పెద్దపల్లి జిల్లాకేంద్రంలో బుధవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, ఏళ్ళ తరబడిగా ఫీజు రీ రీంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు విడుదల చేయని కారణంగా విద్యార్థులు నరకయాతన అనుభస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావొస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించ కుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. రీంబర్సు మెంటు, స్కాలరుషిప్పులు విద్యార్థుల హక్కని, వాటిని ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందని ధ్వజమెత్తారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు, ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధ కారంలోకి నెట్టి వేయబడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, విద్యావ్యవస్థ తీరు మారడం లేదని నిస్సహాయత వ్యక్తపరిచారు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఒకవేలం ప్రభుత్వ, ఉద్దేశ్యం అదే అయితే గనక కాంగ్రెస్ భరతం పడతామని హెచ్చరించారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలాదిమంది విద్యార్థులు స్కాలరుషిప్పుల కోసం వేచిచూస్తున్నారని, వారందరి ఉసురు కాంగ్రెస్ నేతలకు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ, నూతనంగా ఇంట ర్నేషనల్ పాఠశాలలంటూ, యూనివర్సిటీలంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటోందని ఆక్షేపించారు ప్రభుత్వం వెంటనే స్కాలరుషిప్పులు, ఫీజు రీయింబర్సు మెంటు విడుదల చేయని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ ఆందోళనలో ఎస్ఎఫ్డి రాష్ట్ర కో కన్వీనర్ మారం సందీప్ ఎస్ఎఫ్డి రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ నగర కార్యదర్శి జంగపల్లి అరవింద్, నాయకులు అరవింద్ గణేష్, దినేష్, జశ్వంత్ దేవా, విగ్నేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం... మాధవ సేవతో సమానం

**: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్.**

**అమరవీరుల త్యాగాలకు నివాళిగా జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం. ఓపెన్ హౌస్ కార్యక్రమం**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**





రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ ఇందారం లోని మహి ఫంక్షన్ హల్ లో అమరవీరుల త్యాగాలకు నివాళిగా జైపూర్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, ఓపెన్ హౌస్ కార్యక్రమం కు అంబర్ కిషోర్ ఝా, గారు ముఖ్య అతిథిగా హాజరై మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల




గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. పలు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ...విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీస్ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు, యువత సహకరించినప్పుడు పోలీస్ వారి ఉత్సాహం, విశ్వాసం రెట్టింపు అవుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మారుమూల ప్రాంతంలను పోలీస్ వారు సందర్శించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం ఒక పోలీస్ శాఖ తోనే సాధ్యం అవుతుంది అన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని దేశ రాష్ట్ర అభివృద్ధిలో, సామాజిక సామరస్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సంఘవిద్రోక శక్తులు దేశంపై గాని రాష్ట్రంపైగా దాడీలకు పాల్పడినప్పుడు ఐక్యమత్యంగా ఉండి రక్షించుకోగలం అన్నారు. రాష్ట్ర, దేశ రక్షణ కోసం పోలీస్, ఇతర సెంట్రల్ అర్మడ్ ఫోర్స్ లలో ఉద్యోగాలను సాధించి రాష్ట్ర దేశ రక్షణ కొరకు దోహదపడటం, సహకరించడం చేయాలనీ కోరారు. రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా ప్రజల అత్యవసర పరిస్థితి ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్త దాన శిబిరం లు ఓపెన్ హౌస్ లు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఇలాంటి సమయంలో మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో ఉన్న వారికీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లిస్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, చెన్నూర్ ఇన్స్పెక్టర్ దేవేందర్, చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె నరేష్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్ ఐ సంతోష్, లక్ష్మి ప్రసన్న, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి- టీకాలు




**ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ మల్లేశం ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు ఈ సందర్భంగా డాక్టర్ మల్లేశం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆవులు గేదలు ఇతర పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రతి గ్రామంలో గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందని ప్యాడి రైతులు ప్రతి ఒక్కరు పశువులకు ఆవులకు గేదెలకు వేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఓదెల పశు వైద్యాధికారి మల్లేశంతో పాటు గోపాలమిత్ర వైద్యులు గోపతి ప్రవీణ్ తో పాటు రైతులు పాల్గొన్నారు

## బచ్చు వారి వివాహ వేడుకకు హాజరైన మాజీ ఏఎంసి చైర్మన్ ఎమ్మెన్నార్ సమ్మి గౌడ్ చిలువేరు

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 29/అక్షరం న్యూస్ :-**



కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ కి చెందిన బచ్చు తాండవ లక్ష్మి-లక్ష్మీనారాయణ దంపతుల కుమార్తె ప్రణతి వివాహము వరుడు రామ్ నాథ్ తో హరిహర గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుక కు కేసముద్రం మాజీ ఏఎంసి చైర్మన్ మర్రి నారాయణ రావు,గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గార్లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వోలం చంద్రుడు, వోలం గోవర్ధన్,ఎర్రంశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## ఇంట్లోకి చేరిన వర్షపు నీరు.. ఆందోళనలో బాధిత కుటుంబం



**శంకరపట్నం/ కరీంనగర్/ అక్టోబర్ 29( అక్షరం న్యూస్)**

శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన చల్లూరి కుమార్ ఇంట్లోకి వర్షపు నీరు చేరింది.రెండు రోజుల కురుస్తున్న వర్షానికి రేకులు పగిలి బట్టలు,బియ్యం తడిచినట్లు బాధితుడు తెలిపాడు.ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో పెట్టుకుంటే అధికారులు రెండో విడతలో మంజూరు చేయిస్తామని మాట దాటవేస్తున్నాడని బాధితుడు తెలిపారు.వర్షపు నీరు ఇంట్లోకి చేయడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## మొంథా తుఫాన్ ముప్పు.. రైతన్నల పరేషాన్!



**శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 29 / అక్షరం న్యూస్ :-**

మొంథా తుపాన్ ప్రభావం వల్ల కరీంనగర్ జిల్లాలో పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి. వర్షాలు, గాలుల దెబ్బకు పంటలకు భారీ నష్టం సంభవిస్తుంది. శంకరపట్నం మండలాలలో ఇటీవలే వర్షాలతో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు వరి,పత్తి, కూరగాయల పంటలపై మొంథా తుపాన్ ముప్పు మరింత పెరిగింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వర్షాలతో నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి కేంద్రాలలో దాన్యం చుట్టూ నీరు చేరి నాణ్యత కోల్పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా వర్షాలు కురుస్తుండడంతో వరి, కూరగాయల పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. ప్రకృతి పకోపానికి రైతులు విలవిల్లాడుతున్నారు.పంటలు చేతికి అందివస్తున్న తరుణంలో ఎడతెరిపిలేని వానలతో రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోత దశకు వచ్చేసరికి వర్షాలు కురుస్తుండటంతో రైతులు పంట చేతికి అందకుండా పోతుందేమోనని ఆందోళన చెందుతున్నారు.మొంథా తుఫాన్ కారణంగా వరుసగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో వరి పంటలు కొన్ని పొట్ట దశలో ఉండగా,మరికొన్ని10,15 రోజులలో కోయనున్నారు. మండలాలలో కూరగాయలు ఎదుగుదల లోపించి కాయలు కాసే దశలో ఆకులు పండు బారుతున్నాయి.ఈ పరిస్థితి అంతా దిగుబడి పై ప్రభావం చూపనుంది. వర్షాల కారణంగా వేసిన పంటలు నాశనమవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.పంటల నష్టం పై ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# మొంథా ఎఫెక్ట్‌తో రైతులు విలవిల



**ఓదెల పెద్దపల్లి అక్టోబర్-29 (అక్షరం న్యూస్)**



ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ముందే వర్షానికి తడిసి ముద్దయితుంటే తట్టుకోలేక రైతన్న విలవిలలాడిపోతున్నాడు లేటుగా వేసిన పంటలకు చాలీచాలని పిండి బస్తాలతో అధికారులతో కొట్లాడి యూరియా బస్తాలు సంపాదించి పంటను కాపాడుకొని చేతికొచ్చే సమయానికి వర్ణదేవుడి రూపంలో శాపంగా మారింది ఎలాగో పంటను కాపాడుకొని పంటను కోసుకొని చేసిన అప్పులు తీర్చుకుందాం అనే సమయానికి అకాల వర్షం విరుసికపడడంతో అన్నదాత బతుకు ఆగమవుతుంది ప్రభుత్వం ఎంత ఆర్థిక సాయం చేసిన అన్నదాతకు అప్పులు తీరేలా వరద నీటిలో మునిగిన పంటను చూసి కోసిన కుప్ప పోసిన వడ్ల వర్షానికి కొట్టుకుపోతున్న వడ్లను చూసి కుప్పకూలిపోతున్న అన్నదాతకు దిక్కు ఎవరుఓదెల మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది. బుధవారం మండలంలోని గ్రామాల్లో భారీ వర్షం కురుస్తుంది వర్షం వల్ల వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఉదయం పూట ఆరవస్తు సాయంత్రం పూట పోగుచేస్తూ అవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని శుభ్రం చేసుకుంటారు. తుఫాన్ ప్రభావంతో ఆ పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో భారీ వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం తడిసి ముద్ద అవుతున్నాయి వర్షపు వరదలకు కొట్టుకుపోతుందో అన్న భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఓపెన్ కాకపోవడం వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడం లేక రైతులు అవస్థ పడుతున్నారు. చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు హడలిపోతున్నారు. మరికొంత ఏరియాలో వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో తుఫాన్ అలెర్ట్ రైతులు కోతలను నిలిపివేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులను తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పంట తడిసిపోతుంది. మరికొందరుఆరబెట్టుకోవాలని ధాన్యం కొనుగోలు వద్దకు వస్తే.. ధాన్యం ఆరేది ఏమో కానీ తడిసేదే ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారువెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదు చేసిన ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.మొత్తానికి మొంథా తుఫాన్ రైతులను కన్నీరు పెట్టించేందుకే వచ్చిందని వాపోతున్నారు రైతులు.

## ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న వాగు..రాకపోకలకు అంతరాయం

**శంకరపట్నం/ కరీంనగర్/ అక్టోబర్ 29(అక్షరం న్యూస్)**



శంకరపట్నం మండలం అర్కండ్ల వాగు రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరని వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తుంది. అర్కండ్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గ్రామస్తులకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.ప్రభుత్వాలు మారిన తమ గ్రామ తలరాత మారడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు గ్రామ ప్రజలు అధికారులకు, నాయకులకు అర్కండ్ల వాగుపై లో లెవెల్ బ్రిడ్జి నిర్మించామని వేడుకొన్న ఫలితం శూన్యమాని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## రక్తదానం - మహాదానం

### యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి -ఎల్లారెడ్డి సిఐ: రాజారెడ్డి

**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ అక్టోబర్ 29/ అక్షరంన్యూస్:**





రక్తదానం మహాదానమని ప్రతి ఒక్కరూ రక్తదానంచేసేందుకు ముందు కు రావాలనిఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి అన్నా రు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారో త్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు రక్తదా నం ప్రాణదానం అనే స్ఫూర్తిదాయ కార్యక్ర మంలో భాగంగాఎల్లారెడ్డి డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొ సైటీ సహకారంతో బుధవారం ఎల్లారెడ్డి ప ట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫం క్షన్ హాల్ లోరక్తదానశిబిరాన్ని నిర్వహించా రు ఇందులో ప్రజారక్షణలో నిరంతరం పని చేసే పోలీసులు విధినిర్వహణతో పాటు ర క్తదానం చేసిమరికొందరికి ప్రాణదాతలుగా మారటానికి సిద్ధమయ్యారు వారి స్ఫూర్తికి తాము కూడా సై అంటూ యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి 56 యూనిట్ల రక్తాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐ రాజారె డ్డి మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు సంభ వించినప్పుడు క్షతగాత్రులకుసకాలంలో ర క్తం లభించక పోవడంతో చాలామంది త మవిలువైనప్రాణాలనుపోగొట్టుకుంటున్నా రనిఅన్నారు ట్రాఫిక్ నియమాలను పాటిస్తే రోడ్డుప్రమాదాలు జరగడానికిఆస్కారం ఉం డదని అన్నారు అదేవిధంగాయువత బా ధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్ష ణకు పాటుపడాలని చెడుఅలవాట్లకు దూ రంగా ఉంటూ సన్మార్గంలో పయనిస్తూ ఎల్ల వేళలా పోలీసులకు సహకరించాలని సూ చించారు ఈ కార్యక్రమంలో సిఐ రాజారెడ్డి ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ లింగంపేట ఎస్సై ప్రదీప్ కుమార్ గాంధారి ఎస్సై ఆంజనేయులు ఎ ల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాజీ మున్సిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్ దీపక్ కుమార్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ సెక్రెటరీ జోషి శ్రీధర్ రెడ్ క్రా స్ సొసైటీ ఎల్లారెడ్డి మండల చైర్మన్ జనార్ద న్ రెడ్డి పోలీసు సిబ్బందితదితరులు పాల్గొ న్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఎస్సై దికొండ రమేష్





**ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 29 (అక్షరం న్యూస్)**

మండల ప్రజలకు మానేరు పరివాహక ప్రాంత ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు. లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తి నీటిని కిందికి వదలడంతో మానేరు పరివాహక ప్రాంతాలైన కేశవాపూర్ గుండ్లపల్లి కనగర్తి మడక పోత్కపల్లి. రూపు నారాయణపేట్ ఇందుర్తి గుంపుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానేరు నీటి ప్రభావం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు., పశువుల కాపర్లు చెరువులు, ఒర్రెలు వరద కాలువలు దాటవద్దని, గూడెం నక్కల ఒర్రె కొలనూర్ వరద కాలువ రైల్వే అండర్ బ్రిడ్జిలు నీళ్లు చేరి ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నదని యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. . ఇప్పటికే చెరువులు, వరద కాలువలు ఒర్రెల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 29:**
భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో దాన్యాన్ని దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. రానున్న రెండు, మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు,ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9052308621కు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరితెలిపారు.

# రామన్నగూడెంలో రైతులకు మొక్కజొన్న విత్తనాల పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 29:**
కేంద్ర మొక్కజొన్న పరిశోధన స్థానం-వింటర్ నర్సరీ విభాగంతో పాటు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రథమ క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామ న్నగూడెం గ్రామానికి చెందిన 50 మంది రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిహెచ్ఎం-206 విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వింటర్ నర్సరీ విభాగం అధికారి సునీల్, రైతు విజ్ఞాన కేంద్రం భువనగిరి కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.శ్రీలత, ఎవో శ్రీనివాస్ రెడ్డి, ఎఈవో కల్పన, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పీహెచ్డీ పట్టా పొందిన కామారెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**మద్నూర్ / అక్టోబర్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)**
ఒక వైపు ఉపాధ్యాయ వృత్తి చేపట్టుతు మరోవైపు ఉన్నత విద్యాలను సాధిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఉపాధ్యాయుడు మొహమ్మద్ షకీల్. చిన్నపటి నుండి ఇంటి బాధ్యతలు చేపట్టి క్రమ శిక్షణ తో కూడిన విద్యాను కొనసాగిస్తూ అనుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగాడు. 2012 డియస్సి లో హిందీ ( స్కూల్ అసిస్టెంట్) టీచర్ గా బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయ వృత్తిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అర్థం అయ్యే సులభ పద్ధతి ద్వారా వారికి పాఠ్య పుస్తక జ్ఞానం అందించడం తో పాటు ఉన్నత విద్యా సాదించాలనే తపన నెరవేరడం జరిగింది.
ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎ. హిందీలో గోల్డ్ మెడల్ సాధించారు,తర్వాత మౌలానా ఆజాద్ కేంద్రీయ ఉర్దూ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఫిల్ చేసారు. 2012లో హిందీ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని పొంది తన చదువును ఆపకుండా ముందుకు సాగారు. నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి హిందీలో పీహెచ్‌డీ పట్టా సాధించారు. విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ హిందీ విభాధ్యక్షురాలు ప్రొఫెసర్ డబ్ల్యూ. మాయదేవి మార్గదర్శకత్వంలో ఈ డాక్టరేట్ పూర్తి చేసిన షకీల్, చదువు విలువను అంచెలంచెలుగా అర్థం చేసుకుని ఈ విజయాన్ని పొందారు.చదువు మన జీవితానికి మార్గదర్శకం. కష్టాలు ఎదురైనా, స్వయం ప్రయత్నాలతో ఏదైనా సాధ్యమే అని షకీల్ తన అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, మిత్రులు, కుటుంబ సభ్యులు షకీల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్‌లో ఎన్టిపిసి వైద్య శిబిరం

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి రామగుండం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా బుధవారం లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ యుపిఎస్ స్కూల్ ప్రాంతంలో సిజినల్ వ్యాధులపై బిపి షుగర్ వివిధ రకాల వ్యాధులపై మెడికల్ క్యాంపు నిర్వహించారు. స్థానికులు అనేకమంది ఈ శిబిరంలో పాల్గొన్నారు. రోగులకు అవసరమైన మందులు కూడా ఇవ్వడంతో పాటు సంబంధించిన డాక్టర్ భాను ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ అన్వర్ వారి సిబ్బంది తో వచ్చిన ప్రజలను పరీక్షించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య నాయకులు మాజీ కార్పొరేట్ కందుల సతీష్ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీపురం యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు మెంద మహేందర్ . సత్యనారాయణ మెట్టు సుమన్ మరియు మహిళలు వృద్ధులు పాల్గొన్నారు



# రఘునాథపల్లిలో అదుపు తప్పి డివైడర్ పైకి ఎక్కిన కారు

**తప్పిన ప్రమాదం.. కారులో ఉన్నవారు సురక్షితం**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 29:**
ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షానికి మండల కేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారితో పాటు సర్వీస్ రోడ్డుపై ఆర్వీఎస్ కాంప్లెక్స్ వద్ద వర్షపు నీరు బారీగా నిలిచిపోయింది..దీంతో హైదరాబాద్ నుండి వరంగల్ వైపు వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి డివైడర్ పక్కన ఉన్న ఇనుప కంచెను ఢీ కొట్టి డివైడర్ పైకి ఎక్కిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. కారు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల పెను ప్రమాదం తప్పింది.. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు. ఇంతకు ముందు కుడా పలు మార్లు బారీ వర్షాలు కురిసినప్పుడు అటు జాతీయ రహదారిపై.. ఇటు సర్వీస్ రోడ్డుపై భారీగా వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు.. సంభవించినప్పటికి సంబందిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జాతీయ రహదారిపై ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ు-జాతీయ రహదారిని పరిశీలించిన కలెక్టర్.. రఘునాథపల్లిలో జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలువడం వల్ల వాహనదారులతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తెలుసుకున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా. వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం సందర్శించి రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని పరిశీలించారు. వర్షపు నీటిని తొలగించి ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగకుండ చర్యలు తీస కోవాల్సిన అవశ్యకత గురించి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ వివరించి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# సొయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాంతారావు




**మద్నూర్ /అక్టోబర్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో సొయా కేంద్రాన్ని ఎమ్మెల్యే కాంతారావు ప్రారంభించడం జరిగిందని సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ తెలిపారు. బుధవారం రోజున మార్కెట్ కార్యాలయంలో రైతులు తెచ్చిన సోయను ఎమ్మెల్యే కాంతారావు తూకం చేసి సొయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ రైతులు కష్ట పడి పండించిన సోయను దళారులకు అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తెచ్చిన అమ్ముకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఒక క్వింటల్ సొయా ధర 5,328 రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సొయా కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారి యొక్క సొయాను కొనుగోలు చేసి రైతన్నలకు మార్కెట్ ద్వారా సేవాలు అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం అనేక సంక్షేమ పథకాలతో పాటు రైతులు పండిస్తున్న ప్రతి పంట అధిక దిగుబడి, పండించిన పంట కు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అనీ తెలిపారు. రైతులకు ఏ ప్రభుత్వాలు కూడా ఋణ మాఫీ చేయలేదని తెలిపారు. కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 2 లక్షల రూపాయలు మాఫీ చేసి వారి యొక్క అప్పుల కష్టాలను దూరం చేసి వారి భవిష్యత్తు ఉజ్వలంగా కుటుంబ సభ్యులతో ప్రతి రైతు సంతోషం గా ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా రైతులకు అండగా ఉన్నదని తెలిపారు. రైతులు పండించిన సొయా కు బయట మార్కెట్ కంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో గిట్టుబాటు ధర కలుగడం తో రైతన్నలు సంతోష వ్యక్త పర్చడం జరిగింది. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే కాంతారావు కు సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ , సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, ఆలయ చైర్మన్ రామ్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు, డోంగ్లీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజానాన్ దేశాయి, జావీద్ పటేల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివాజీ రాథోడ్, సొసైటీ కార్యదర్శి బాబు రావు, సూసైటీ మాజీ చైర్మన్ కొండా గంగాధర్, యువ మైనారిటీ నాయకుడు అజీమ్ (లాల), విట్టల్ గురూజీ, తదితరులు పాల్గొన్నారు.


# చిత్ర లేఖనం క్రీడాలలో రాణిస్తున్న మహాత్మ జ్యోతిభ పూలే విద్యార్థిని





**మద్నూర్ /అక్టోబర్ 29 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
చదువు తో పాటు విద్యార్థులకు క్రీడాలలో మంచి నైపుణ్యం ప్రతిభ చాటుకోవడం తో మండల వాసులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిభ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని నల్లాల సాయి స్మరణ తన ప్రతిభ నైపుణ్యం తో ఇటు చిత్ర లేఖనం అటు క్రీడాలలో మొదటి స్థానం సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేయడం జరుగుతుంది. పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన నల్లాల సాయి స్మరణ మహాత్మ జ్యోతిభ గురుకులంలో 9 వ తరగతి చదువుకుంటుంది. అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయుల బృందం సభ్యులు, పి. ఈ. టి. కృషి ఫలితంగా విద్యార్థులు తమ యొక్క నైపున్యాన్ని వ్యక్త పర్చడం జరుగుతుంది. నల్లాల సాయి స్మరణ ప్రముఖుల చిత్రలను గీసి అందరి మన్నాలను పొందటం జరిగింది. గురుకులం నుండి అండర్ - 16 మండల స్థాయి క్రీడా పోటీలలో నల్లాల సాయి స్మరణ వాలీబాల్ రంగంలో మొదటి బహుమతి గెలుపొందటం ఆమె క్రీడా నైపుణ్యానికి నిదర్శనం అనీ. అమ్మాయిలు ఇటు చదువు తో పాటు అటు క్రీడా రంగాలలో రాణించడం, ఆయా రంగాలలో తమలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీయడం జరుగుతుంది. విద్యార్థి యొక్క నైపుణ్యం కు మహాత్మ జ్యోతిభ గురుకుల ఉపాధ్యాయ బృందం సభ్యుల తో పాటు అటు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈమె ను ఆదర్శంగా తీస్కొని మిగతా విద్యార్థినియులు చదువు తో పాటు ఆయా క్రీడా రంగాలలో రాణించాలని మండల, జిల్లా, పాఠశాల, తల్లిదండ్రుల పెరు ప్రక్యత సాధించాలని నల్లాల సాయి స్మరణ తల్లిదండ్రులు కోర్తున్నారు.

# సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్.. ఇంతకీ ఏంటీ జోమో?



రోజురోజుకూ సాంకేతికత అభివృద్ధి చెందుతోంది. అది పెరుగుతూనే మనల్ని, మన సమయాన్నీ లాగేసుకుంటోంది. ఫోన్ చూడకపోయినా.. సోషల్‌మీడియాలో కామెంట్లు, లైకులూ రాకపోయినా తెగ ఫీలైపోయేలా చేస్తోంది.ఫోన్‌కు దూరంగా ఉండాల్సివస్తే ఏదో కోల్పోతున్నామన్న భయాన్ని క్రియేట్ చేసింది. ఈ పోకడనే ఫియర్ ఆఫ్ మిస్సింగ్ ఔట్.. ఫోమోగా వ్యవహరిస్తుంటారు. దీని గురించి చాలా మందికి తెలిసిందే. కొత్తగా ఫోమోకు రివర్స్ ట్రెండ్ మొదలైంది. ఈ సోషల్ ప్రపంచంలో పడి ఏదో మిస్ అయిపోతున్నామన్న భావన పెరుగుతోంది. దీన్నే జాయ్ ఆఫ్ మిస్సింగ్ ఔట్.. జోమోగా పిలుస్తున్నారు. ఇంతకీ ఏమిటీ ట్రెండ్?సోషల్‌మీడియా ఫీడ్‌లు, హ్యాష్‌ట్యాగ్‌లు, ఇన్‌స్టారీల్స్.. అంటూ ఎంతసేపూ సోషల్‌మీడియాకు బానిసైపోయి చిన్న చిన్న ఆనందాలకు, మానవ సంబంధాలకు దూరం అయిపోతున్నామన్న భావనే ఈ జోమో. ప్రస్తుతం ఈ హ్యాష్‌ట్యాగ్ విపరీతంగా ట్రెండ్ అవుతోంది. టిక్‌టాక్‌లో ఏకంగా 53 మిలియన్ వ్యూస్ వచ్చాయని ఫోర్బ్స్ చెబుతోంది. వాస్తవానికి జోమో అనేది కొత్త పదమేమీ కాదు. 2012లోనే అమెరికాకు చెందిన అనిల్ డాష్ అనే ఔత్సాహిక పారిశ్రామికవేత్త దీన్ని కనుగొన్నాడు. తన కొడుకు పుట్టిన నెల రోజులకు తాను ఏం కోల్పోయింది తెలుసుకున్నాడు. ఈ క్రమంలో జోమో అనే పదాన్ని వినియోగించాడు. అప్పటి నుంచే జోమో వాడుకలో ఉంది.ఆనందించాల్సిన క్షణాలను ఈ జోమో గుర్తు చేస్తుంటుందని ఇజ్రాయెల్‌కు చెందిన బార్ ఇలాన్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ టాలి గజిత్ పేర్కొన్నారు. ఏదో కోల్పోతున్నామన్న భావన, అసూయకు దూరంగా మనల్ని ఉంచుతూ మధురక్షణాలను ఆస్వాదించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జోమో వల్ల ఉత్పాదకత, చేసే పనిపై ధ్యాస కూడా పెరుగుతుందని క్లీవ్‌లాండ్ క్లినిక్ పేర్కొంది. అలాగని బాహ్య బంధాలను పూర్తిగా తెంచుకోవడం, సోషల్ బంధాలకు దూరంగా ఉండడం పరిష్కారం కాదని, ఎంపిక చేసుకున్న ముఖ్యమైన ఈవెంట్లకు హాజరుకావడం అని నిపుణులు చెబుతున్నారు.

# సిగరెట్ కంటే చాక్లెట్స్ రివెరీ డేంజర్..



చాక్లెట్, సిగరెట్ ఈ రెండింటినీ విపరీతంగా ఇష్టపడేవారు చాలా మంది ఉన్నారు. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులే అనే ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు.ధూమపానానికి తప్పదు భారీ మూల్యం.. పొగ తాగకండి..అంటూ ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు ఇచ్చినా సరే కొంతమంది మాత్రం మేమింతే అన్నట్లుగా ప్రవర్తిస్తారు. ముఖ్యంగా యువత ఫ్యాషన్ అంటూ అదే పనిగా సిగరెట్లు కాల్చుతారు. ఇక చాక్లెట్ విషయానికి వస్తే చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకు వీటిని చాలా ఇష్టంగా తింటారు. వీటిని మితంగా తీసుకుంటే పర్వలేదు కానీ ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. కొంత మంది మాత్రం వీటిని అదే పనిగా తినడానికి ఇష్టపడతారు.సిగరెట్, చాక్లెట్ ఈ రెండింటికీ మార్కెట్లో డిమాండ్ ఎక్కువ. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులేనన్న ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో ? ఏది ఎక్కువ హాని కలిగిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..

సిగరెట్లు లేదా చాక్లెట్.. మనం రోజూ ఐస్ క్రీం, చాక్లెట్, క్యాండీ, బిస్కెట్లు, అనేక ఇతర వస్తువులను తీసుకుంటాము, వాటిలో ఏదో ఒక విధంగా చక్కెర కలుపుతారు. చక్కెర రెండు రకాలు, ఒకటి సహజ చక్కెర, ఇది పండ్లు, పాల ఉత్పత్తులలో లభిస్తుంది. ఇది శరీరానికి ఎటువంటి సమస్యను కలిగించదు కానీ ఆహార పదార్థాలలో కలిపిన చక్కెర మన ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. దీని కారణంగా మీ ఆరోగ్యం వేగంగా క్షీణిస్తుంది. మీరు క్రమంగా చక్కెరకు బానిసలవుతారు. ఇది సిగరెట్ల కంటే ప్రమాదకరమైనది. కొకైన్ బానిసలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులయ్యే విధంగానే ఊబకాయం ఉన్నవారు జంక్ ఫుడ్ పట్ల ఆకర్షితులవుతారని ఒక అధ్యయనంలో తేలింది. మీరు నిరంతరం చాక్లెట్ లేదా తీపి పదార్థాలు తీసుకుంటుంటే అది మీకు సిగరెట్ కంటే ప్రమాదకరం కావచ్చని నిపుణులు చెబుతున్నారు

# భారీ లాభాల్లో సూచీలు.. 71వేల ఎగువన సెన్సెక్స్



ముంబయి: దేశీయ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నిన్న భారీగా నష్టపోయిన సూచీలు..ఆయా షేర్లలో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. దీంతో సెన్సెక్స్ ఇంట్రాడే కనిష్ఠాల నుంచి 1100 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 21,450 పాయింట్ల ఎగువన ముగిసింది.ఉదయం సెన్సెక్స్ 70,165.49 పాయింట్ల (క్రితం ముగింపు 70,370.55) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. మధ్యలో కాసేపు నష్టాల్లోకి వెళ్లినా ఇంట్రాడేలో ఎక్కువ సేపు లాభాల్లోనే కదలాడింది. చివరికి 689.76 పాయింట్ల లాభంతో 71,060.31 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 215.15 పాయింట్ల లాభంతో 21,453.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.12గా ఉంది.సెన్సెక్స్‌లో టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా.. యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.88 డాలర్లు వద్ద.. బంగారం ఔన్సు ధర 2033 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.లాభాల్లో జీ షేర్లు: సోనీతో డీల్ రద్దవ్వడంతో నిన్న భారీగా నష్టపోయిన జీ ఎంటర్‌టైన్ మెంట్ షేర్లు ఇవాళ కాస్త కోలుకున్నాయి. ఎన్‌ఎస్‌ఈలో ఇవాళ జీ షేర్లు 6.28 శాతం లాభంతో 165.75 వద్ద ముగిశాయి.

## అద్భుతమైన ప్రయోజనాలను

# అందించే వేప నూనె..

ఆయుర్వేదంలో వేపకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వేపాకులు, బెరడు, పువ్వులు, పండ్లు.. ఇలా అన్ని భాగాల్లోనూ ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. వాటిని అనేక వ్యాధులను నయం చేసేందుకు భిన్న రకాలుగా ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే వేప నూనె ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగంలో ఉంటుంది. వేప పండ్లపై అధిక పీడనంలో ఒత్తిడి కలిగించడం ద్వారా వేప నూనెను తయారు చేస్తారు. వేప నూనె వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వేప నూనెలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. అజాడిరాక్టిన్, నింబిన్, నింబిడిన్, గెడునిన్, నింబొలైడ్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు వేప నూనెలో ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ కారకాలుగా పనిచేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రోగాలు రాకుండా ఉంటాయి.ఫంగస్ పెరగకుండా..వేప నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలు, చర్మ ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వేప నూనెలో యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు, గోర్లు, పాదాలు, గజ్జలు వంటి భాగాల్లో వచ్చే ఫంగస్, ఈస్ట్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఆయా భాగాల్లో ఉండే దురద, దద్దుర్లు తగ్గిపోతాయి. బ్యాక్టీరియా, ఫంగస్, ఈస్ట్ పెరగకుండా చేసే గుణం వేప నూనెలో ఉంటుంది. అందువల్ల ఆయా చర్మ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. వేప నూనెలో యాంటీ వైరల్ గుణాలు సైతం అధికంగానే ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ నూనె పలు రకాల వైరస్‌లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని తేలింది. దీని వల్ల జ్వరం వంటి వాటిని తగ్గించుకోవచ్చు.చర్మ సమస్యలకు..వేప నూనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మొటిమలు ఉండే ప్రాంతంలో ఎరుపుదనం, దురద, వాపులు తగ్గుతాయి. తామర, గజ్జి, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులకు సైతం వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని రాయడం వల్ల వాపులు, దురదలు, మంట తగ్గిపోతాయి. వేప నూనె సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి తేమను అందించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.ఎలాగైనా వాడవచ్చు..వేప నూనెను వాడడం వల్ల ముఖంపై ఉండే ముడతలు, వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. సహజసిద్ధమైన నిగారింపు వచ్చి యవ్వనంగా కనిపిస్తారు. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలోనూ వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. వేప నూనెను అన్ని రకాల చర్మాలు ఉన్నవారు వాడవచ్చు. ముఖ్యంగా ఆయిల్ స్కిన్ ఉన్నవారు జిడ్డుగా అవుతుందని భయ పడాల్సిన పనిలేదు. దీన్ని వాడితే జిడ్డుగా ఉన్న చర్మం సాధారణ స్థితికి వస్తుంది. అధికంగా స్రవించే నూనెల ఉత్పత్తి తగ్గుతుంది. వేప నూనెను వాడితే పొడి చర్మం తేమగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. వేప నూనెను నేరుగా చర్మంపై రాయవచ్చు. లేదా ఏదైనా పదార్థంలో కలిపి కూడా వాడుకోవచ్చు. పెరుగు, పసుపు, తేనె, నిమ్మరసం, చల్లని పాలు, టమాటా గుజ్జు, బొప్పాయి గుజ్జు, కొబ్బరినూనె వంటి వాటిల్లో కలిపి ఆయా సమస్యలకు ఔషధంగా వాడుకోవచ్చు.



# 70శాతం ముస్లిం మహిళల్లో విటమిన్-డీ లోపం..!



జౌన్‌పూర్‌లోని ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం చేసిన పరిశోధనలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. 70శాతం మంది ముస్లింలు విటామిన్-డీ లోపంతో బాధపడుతున్నారని.. మరో 30శాతం మంది హిందూ మహిళలు వెన్నునొప్పి, వివిధ ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు. ఎముకల సాంద్రత తగ్గడం వల్ల పగుళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు తెలిపారు. మహిళలు సైతం ఈ విషయాన్ని గ్రహించరని.. కొన్ని సందర్భాల్లో ఎముకలు స్వయంచాలకంగా విరిగిపోతాయని తెలిపారు.ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం సీనియర్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమేశ్ కుమార్ సరోజ్ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన 100 మంది హిందూ, 100 మంది ముస్లిం మహిళలపై నిర్వహించారు. పరిశోధన డేటా ప్రకారం.. పది నుంచి 20 సంవత్సరాల మధ్య వయసు గల 60 మందిపైగా ముస్లిం బాలికలు ఫ్యాక్చర్ సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల దాదాపు 35 మంది మహిళలు ఎముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు.చాలా మంది మహిళలు ఆకస్మిక ఎముక పగుళ్ల సమస్యతో బాధపడుతున్నారని.. వైద్య పరిభాషలో దీన్ని ఆస్టియోమలేసియాగా పిలుస్తారని డేటా తెలిపింది. శరీరంలో విటమిన్ డీ పరిమాణం బాగా తగ్గిన సమయంలోనే ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. హిందూ మహిళల్లో ఈ సమస్య 70 శాతం తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. దీనికి ప్రధాన కారణం గ్రామాల్లో నివసించే చాలా మంది హిందూ మహిళలు పొలాల్లో పనిచేస్తుండడం వల్ల తగినంత సూర్యరశ్మి శరీరంపై పడడమే దీనికి కారణం. దీనికి విరుద్ధంగా ముస్లిం మహిళలు ఎక్కువ సమయం బురా? ధరించడం వల్ల సూర్యరశ్మిని శరీరాన్ని కాకపోవడం వల్ల విటమిన్-డీ స్థాయి తగ్గుతుందని పరిశోధనలో తేలింది. డాక్టర్ సరోజ్ బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో ఆస్టియోమలేసియా రోగులకు సాధారణంగా వెన్నునొప్పి, కండరాల ఉద్రిక్తత, తిమ్మిర్లు, చిరాకు వంటి సమస్యలు ఉంటాయని గుర్తించారు. ఎముకలు బలహీనపడతాయి. చాలామంది సాధారణ ఆరోగ్య సమస్యలుగా భావిస్తారని, నొప్పుల నివారణకు మందులు లేదంటే మల్టీ విటమిన్లు వంటి మందులను మాత్రమే తీసుకుంటారని డేటా పేర్కొంది. సమస్య నుంచి బయపటపడేందుకు ఉదయం, సాయంత్రం తేలికపాటి సూర్యకాంతిలో వ్యాయామం చేయడం.. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. అయితే, శీతల పానీయాలను ఎక్కువగా తీసుకోకూడదని చెబుతున్నారు. వాస్తవానికి శరీరంలో విటమిన్ డీ స్థాయి మిల్లీలీటర్‌కు 30 నుంచి 100 నానోగ్రాములు ఉండాలి. జౌన్‌పూర్‌లోని చాలా మంది మహిళల్లో, ఈ స్థాయి 20 కంటే తక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు.ఇది చాలా తీవ్రమైన పరిస్థితని.. ముస్లిం మహిళలు తీవ్రమైన ఎముకల సంబంధిత వ్యాధులతో ఎక్కువగా ప్రభావితమవుతున్నారని డేటా పేర్కొంది. 70 శాతం కంటే ఎక్కువ మంది ముస్లిం మహిళలు ఆస్టియోమలేసియా అనే వ్యాధితో బాధపడుతున్నారని పరిశోధనలో తేలింది. హిందూ మహిళల్లో ఈ సమస్య తక్కువగా ఉందని, ముస్లిం మహిళలు ఈ వ్యాధి బారినపడుతున్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఉమేష్ కుమార్ సరోజ్ తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు

- రైతులకు తీరని నష్టం మిగిల్చిన మొంథా తుఫాన్
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 29/అక్షరం న్యూస్ – :

తుఫాన్ ఎఫెక్ట్ కారణంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా తమ పిల్లలకు విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచుకోవలని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే భారీ వర్షాలు పడుతున్న సమయంలో ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిపివేయాలనీ విద్యుత్ పరికరాలు టీవీ, ఫ్యాన్ ఫ్రిజ్లను ఆఫ్ చేసుకోవడం మంచిదని శిథిల భవనాల, చెట్ల కింద, విద్యుత్ స్తంభాల ప్రక్కన నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, ఎమర్జెన్సీ మెడికల్ కిట్ ప్రక్కనే ఉంచుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల దృశ్య చిన్నపిల్లలకు ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు..

# మొంథ తుపాన్ దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...


**ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్**



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 29/అక్షరం న్యూస్: మొంథ తుఫాన్ అదృష్ట దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎస్సై క్రాంతి కుమార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల కేంద్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, వర్షం కారణంగా

పాత బడిన గోడలు ఇంటి వద్ద ఉండకుండా పునరావాస కేంద్రాల్లో ఉండాలని,ఇంటి సమీపం లో ఎలాంటి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి నీరు నిల్వ ఉండడం ద్వారా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.పిల్లలు బయటకు రాకుండా చూసుకోవాలి అని తల్లి తండ్రులకు సూచించారు. వర్షం పడుతున్నప్పుడు చెట్ల కింద ఉండకుండా చూసుకోవాలి.రైతులు వర్షం పడుతున్నప్పుడు బావుల దగ్గర కరెంట్ పనులు చేయకూడదు,కరెంట్ కి సంబంధించిన ఐరన్ లాంటి వస్తువులను తాకవద్దని,లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు జాగ్రత్త గా వుండాలి ఎస్సై మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భార్యాభర్తల మృతికి కారణమైన వ్యక్తికి 7 స.ల కఠిన కారాగార శిక్ష




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 29/అక్షరం లీగల్ న్యూస్ :భార్యాభర్తల మృతికి కారణమైన వ్యక్తికి 7 స.ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె.కిరణ్ కుమార్ బుధవారం తీర్పు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ కు చెందిన పిప్పళ్ళ సుమంత ఫిర్యాదు ప్రకారం తన అక్క రాజేశ్వర్ కి డోర్నకల్ లో మండలం చిక్కోడు గ్రామానికి చెందిన కొలిపాక అశోక్ తో సుమారు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని ,వివాహం అయిన కొద్ది రోజులకు తన అక్క బావ పాల్వంచ మండలం మంచి కంటినగర్ లో ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని వారిద్దరికీ సంతానం కలరనీ, గత కొద్దిరోజులుగా ఆమె అక్క ఎదురింటిలో ఉండే మాచర్ల ఏసుబాబు తో ఫోన్లో అధికంగా మాట్లాడుచున్నద ని తన భర్త పెద్ద మనుషులతో కూర్చోబెట్టి సర్దిచెప్పి%శీ%చి న తీరు మార్చుకొని. మాచర్ల యేసుబాబు అనే వ్యక్తి తన భార్యను తీసుకొని పోతానని మాచర్ల ఏసుబాబు అశోక్ తో చెప్పాడని ఆ అనుమానము తో 2019 నవంబర్ 5 న తన భార్యను రాడ్డుతో తలపై కొట్టగా రక్తం మడుగులో పడి ఉందని , సుమలత ఫోను చేసినప్పటికీ ఎవరు ఫోన్ ఎత్తనందునందు న, తన అక్కకు తన బావకు ఏం జరిగిందని ఫోన్ చేసినప్పటికి ని ఫోన్ ఎత్తనందున అశోక్ యొక్క తమ్ముడ గు శ్రీనాథ్ కు తెలుపగా అతను భూక్య కోటేశ్వరరావు అనే అతని పంపించి చూడగా తన అక్క రాజేశ్వరి రక్తపు మడుగులో ఉందని, తన బావ అశోక్ ఉరి పెట్టుకొని ఉన్నాడని, సుమలత వచ్చి చూసి తన అక్కను పాల్వంచ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లి ట్రీట్మెంట్ చేపిస్తుండగా చని పోయినదని ,మాచర్ల ఏసుబాబు పై పాల్వంచ టౌన్ పోలీస్ వారికి రిపోర్ట్ ఇవ్వగా అప్పటి ఎస్సై జె. ప్రవీణ్ కేసు నమోదు చేయగా, అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం.అబ్బయ్య, పి. నవీన్ లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేశారు.కోర్టులో 16 మంది సాక్షులను విచారించారు. మాచర్ల ఏసుబాబు పై నేరము రుజువు కాగా, ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్ష, రూ .10,000/- జరిమానా చెల్లించాలి లేదా మూడు నెలల సాధారణ శిక్ష విధిస్తూ కోర్టు లో తీర్పు చెప్పారు. జనమానాలోని రూ.9000/- ఫిక్స్డ్ డిపాజిట్ చేసి అప్పిలు టైం తర్వాత చనిపోయిన అశోక్ కుమారుడగు కొలిపాక భీమ్ ప్రకాష్ కు అప్పీల్ టైం తదుపరి చెందాలని, మిగతా రూ.1000/- గవర్నమెంట్ కు జమ చేయాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై జి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్,( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పి.సి. జరుపుల రవి లు సహకరించారు.

# దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర ఎంతో కీలకం...

- ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్
- సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు, వ్యాసరచన పోటీలు




కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 29/అక్షరం న్యూస్:

మండలంలోని టేకుర్తి గ్రామంలో గల మోడల్ స్కూల్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన సదస్సు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు, భారత దేశ ఏకీకరణకు ఎంతో కృషి చేశారని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు సైబర్ నేరల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు వ్యాసన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల కోసం పోరాడాలీ

**నిషేధిత మావోయిస్టు లు లొంగిపోయి సాధారణ జీవనం గడపాలి జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్బీ నిషేధిత మావోయిస్టు లు లొంగిపోయి సాధారణ జీవనం గడపాలి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. ఇటీవల నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ముగ్గురు సభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన 9,50,000/- ల రూపాయల నగదును చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో చెక్కుల రూపంలో రివార్డు నగదులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని, కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుని వారి చేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయించారని తెలిపారు. లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన మిగిలిన నాయకులు మరియు సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల తరుపున పోరాడాలని కోరారు.లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ, స్థానిక పోలీస్ అధికారుల ద్వారా గానీ లేదా స్వయంగా జిల్లా ఎస్పీ ఎదుట గాని లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ మరియు ఆర్ఐ ఆపరేషన్స్ రవి లు పాల్గొన్నారు.


# యువకుడి ఔదార్యం



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 29/ అక్షరంన్యూస్: తనకు దొరికిన బంగారాన్ని పోగొట్టుకున్న వ్యక్తికిఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు ఓ యువకుడు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల కేంద్రంలో శ్రీనివాస్ అనే వ్యక్తి ఓ వివాహ కార్యక్రమానికి హాజరై తన మూడు తులాల బంగారు చైన్ పోగొ ట్టుకున్నాడు అదే వివాహ కార్యక్రమానికి హాజరైన సాత్వలి గ్రామానికి చెందిన అంజ య్య అనే వ్యక్తికి బంగారు చైన్ దొరకడంతో అతడు వెంటనే తనకు దొరికినబంగారు చై న్ ను పెళ్లి మండపం వద్ద అందజేశాడు త న నిజాయితీని నిరూపించిన అంజయ్యకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా అభినందించారు.

# బ్రెయిన్ స్ట్రోక్ మరణాలతో మన దేశం రెండో స్థానంలో ఉంది..

- డాక్టర్ కందికొండ రాజేందర్ ఎండి డిఎం న్యూరాలజీ
- వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అమృత న్యూరో హాస్పిటల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం




కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 29/అక్షరం న్యూస్:

పట్టణంలోని అమృత న్యూరో హాస్పిటల్ యందు డాక్టర్ కందికొండ రాజేందర్ ఎండి.డిఎం న్యూరాలజీలి లివరల్డ్ స్ట్రోక్ డే 2025లి సందర్భంగా బ్రెయిన్ స్ట్రోక్ గురించి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ లివరల్డ్ స్టోక్ 2025 థీమ్ అనగా ప్రతి నిమిషం చాలా విలువైనది ఎవరీ మినిట్ కౌంట్స్లి బ్రెయిన్ స్ట్రోక్ వస్తే సెకండ్ కు 32000 నిమిషానికి 19 చనిపోయి మెదడుకు సంబంధించిన రక్తప్రసరణ మీద తీవ్ర ప్రభావం చూపుతోంది అని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా బ్రెయిన్ స్ట్రోక్ తో మరణిస్తున్న దేశాల జాబితాలో మన దేశం రెండో స్థానంలో ఉందని, పక్షవాతాన్ని గుర్తించేందుకు లక్షణాలు మాటలు తడబడు రావడం,ఒక కాలు/ఒక చేయి బలహీనంగా మారడం, మతిమరుపు,సరిగా నడవలేకపోవడం,ఒక ప్రక్కకు తోలినట్లుగా ఉండడం కనిపిస్తాయి. ఈ లక్షణాలు గుర్తించిన నాలుగున్నర గంటల్లోపు సరైన వైద్యం అందించి మెదడుకు రక్తప్రసరణను పునరుద్ధరించగలిగితే పక్షవాతం తీవ్రత నుంచి కాపాడుకోవచ్చు దీనికిగాను త్రంబోలైసిస్ ఇంజక్షన్ ను నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చేసుకోవాలని సూచించారు. మనిషికి వచ్చే పక్షవాతంలో రెండు రకాలు ఉంటాయి. మొదటిది ఇష్మిస్ట్రోక్( రక్తం గడ్డ కట్టడం) మెదడులోని రక్తనాళాల్లో రక్త ప ప్రసరణ సక్రమంగా లేక శరీరంలోని కొన్ని భాగాలు చచ్చుబడి పోతాయి, రెండోది హెమరేజిక్ స్ట్రోక్ (రక్తస్రావం) మెదడులో రక్తనాళాలు అంతర్లీనంగా రక్తస్రావం జరుగుతుండడం పక్షవాతం వచ్చేందుకు పలు కారణాలు ఉంటాయి. అందులో ముఖ్యంగా వయసు పెరగడం వారసత్వం ధూమపానం మద్యపానం.. అధిక పని ఒత్తిడితో పక్షవాతం వచ్చేందుకు గల ముఖ్య కారణాలు:- డయాబెటిస్,రక్తపోటు(బిపి), స్థూలకాయం సమస్యలు ఉంటే పక్షవాతం పొంది ఉన్నట్లేనని మీ దగ్గర్లో ఉన్న న్యూరాలజిస్టును సంప్రదించగలరని వైద్యులు డాక్టర్ రాజేందర్ అన్నారు.

# బస్తీలు, పల్లెల్లో సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ఘనంగా జరపాలి

- డిసెంబర్ 26న ఖమ్మం నగరానికి దండుగా కదులుదాం
- ప్రజాక్షేత్రంలో ఉండి విస్తృతంగా ప్రచారం చేపట్టాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే: కూనంనేని




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్ : సిపిఐ వందేళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు ప్రతి పల్లె, బస్తీ నుంచి దండుగా కదలాలని, అందుకోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో జరిగిన కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ శతవసంతాల ఉత్సవాలు కేవలం పార్టీ వేడుకలుగా కాకుండా, ప్రజల ఉద్యమ చరిత్రను గుర్తు చేసే సమయంగా వుండాలని, ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన సిపిఐ చరిత్ర నేటితరానికి ఆదర్శనంగా ఉండేలా మండల, గ్రామ స్థాయిలో ఉత్సావాలు నిర్వహించాలని, వందేళ్ల ఉత్సవాలు సిపిఐ ఆలోచనలను, విలువలను కొత్త తరం వరకు తీసుకెళ్లే అవగాహన కార్యక్రమాలుగా మలచాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ డిసెంబర్ 26వరకు పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రచారాన్ని విస్తృతం చేయాలని సూచించారు. వందేళ్ల సిపిఐ ఉత్సావాలను వేదికగా చేసుకొని కార్మికులు, కూలీలు, రైతులు, ఉద్యోగులు, యువత, మహిళల సమస్యలపై విస్తృత చర్చలు, సదస్సులు, ర్యాలీల ద్వారా ప్రజా చైతన్యం పెంచాలని సూచించారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగురవేయాలని, సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ప్రజల పండుగగా మార్చాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సమావేశంలో మర్రి గోపి కృష్ణ, మాచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, రమణమూర్తి, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావం దృశ్యా అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- ముందస్తు జాగ్రత్త చర్యలతో నష్టాన్ని నివారించండి
- సహాయక చర్యల్లో సిపిఐ శ్రేణులు భాగస్వామ్యం కావాలి కొత్తగూడెం ఎమ్మెల్యే:కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 29/ అక్షరం న్యూస్ : మొంథా తుఫాన్ ప్రభావంతో భద్రాది జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ శాఖ, ప్రజారోగ్య, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పలు సూచనలు అందించారు. భారీ వర్షాలతో తీవ్రమైన నష్టం వాటిల్లె పరిస్థితులు ఉన్నందున అట్టి నష్టాన్ని నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసు కొన్ని నష్టాన్ని నివారించాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు తగిన సూచనలు అందించాలని కోరారు. భారీ వర్షాలతో ముంపుకు గురై ఇబ్బందులు పడుతున్న ప్రజలను నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకునేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని. సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొనాలని సూచించారు. ప్రజల సైతం అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాల గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## జమ్మికుంట పట్టణంలో దొంగల బీభత్సం


**వరుస ఘటనతో ఆందోళన చెందుతున్న పట్టణ ప్రజలు**




కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 29/అక్షరం న్యూస్ :

జమ్మికుంట పట్టణంలోని గోల్డ్ షాప్, మొబైల్ షాప్ లో ఒకేరోజు రెండు దొంగతనాలకు గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని వీణవంక వెళ్లే ప్రధాన రహదారి లో గల ఎస్ఎల్ఎస్ జువెలరీ షాప్ లో గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రోజు రాత్రి షాప్ లో చోరీకి పాల్పడి ఐదు గ్రాముల బంగారం ఎత్తుకెళ్లినట్టు షాప్ యజమాని సురోజు విక్రమ్ తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్ లోని ఫ్లైఓవర్ కింద గల డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి ప్రయత్నం చేసినట్లు షాప్ యజమాని వేముల రాజశేఖర్ తెలిపారు. పట్టణంలో రెండు షాపుల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడినట్లు తెలుసుకున్న పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చోరీకి గురైన రెండు షాపులను పరిశీలించారు. షాపుల యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## జిఎన్ఎం, మిడ్వైఫ్రీ కోర్సుల చేరికల గడువును పొడిగించడమైంది



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 29/అక్షరం న్యూస్బీ జిఎన్ఎం, మిడ్వైఫ్రీ కోర్సుల చేరికల గడువును తేదీ 18.10.2025 నుండి 10.11.2025 వరకు పొడిగించబడినదైనదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ జయలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హత గల విద్యార్థిని, విద్యార్థులు తమ దరఖాస్తును జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎస్ఐ




కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ అక్టోబర్ 29/ అక్షరంన్యూస్: ఓయువకుడు రోడ్డు ప్రమా దంలో గాయపడి రోడ్డుపై నిస్సహాయ స్థితి లో పడి ఉండగా నాగిరెడ్డి పేట ఎస్ఐ భార్గ వ్ గౌడ్ వెంటనే తనపోలీసు వాహనాన్ని ఆ పి అతనికి ఆపన్న హస్తాన్నిఅందించి మాన వతా దృక్పథాన్ని చాటుకున్నారు బుధవా రం పోలీసు అమరవీరుల సంస్మరణ వారో త్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపట్టణ కేంద్రం లోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని ఆయన రక్తదానం చేశారు సాయంత్రం తిరి గి తాను విధులు నిర్వహిస్తున్న నాగిరెడ్డి పే ట పోలీస్ స్టేషన్ కు వెళుతున్న క్రమంలో ఎ ల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోనిదేవునిపల్లి గే ట్ దగ్గర ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు రోడ్డుపై కిందపడితీవ్ర గాయా లతో కొట్టుమిట్టాడుతున్నాడు దీనిని గమ నించిన ఆయన వెంటనే తన పోలీసు వా హనాన్ని ఆపి స్థానికుల సహకారంతో అత నికి పోలీసు వాహనంలో ఎక్కించి ఎల్లారెడ్డి ప్రభుత్వఆసుపత్రికితరలించిప్రాణాపాయం నుండి తప్పించారు ఎస్సై చూపిన మానవ తా దృక్పథానికి పట్టణ ప్రజలు ఇలాంటి అ ధికారులు పోలీసు విభాగానికి గర్వకారణ మని ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తు న్నారు.

## ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో యువకుడికి తీవ్ర గాయాలు



కరీంనగర్/జమ్మికుంట/ అక్టోబర్ 29/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై గుంతలో ద్విచక్ర వాహనం పడి యువక ుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన కిషోర్ గాంధీ చౌరస్తాలోని మెడికల్ షాప్ కు వెళ్తుండగా బ్రిడ్జిపై ఏర్పడిన గుంత వర్షానికి నీటితో నిండి ఏర్పడక ద్విచక్ర వాహనం గుంతలో పడి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కిషోర్ బండి పై నుండి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప మున్సిపల్ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకున్న దాఖలు లేవని పలువులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఫ్లైఓవర్ పైన ఏర్పడిన గుంతలను పూడ్చి ఇలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో తాహెరా బేగం కు సన్మానం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి /అక్టోబర్ 29/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల నూతన ఎంపీడీవోగాబాధ్యతలు స్వీకరించిన తాహె రా బేగంను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు కురుమ సాయిబాబా బుధవారం ఎంపీ డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగాఆయనమాట్లాడు తూమండలఅభివృద్ధికార్యక్రమాలలో కాం గ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పా టు ఎంపీఓ ప్రకాష్ కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వర్షం కారణంగా మొదటి టీ20 రద్దు


**సూర్యకుమార్, శుభ్‌మాన్ గిల్‌ల విధ్వంసం**



కాన్‌బెర్రాలో వర్షం క్రికెట్ అభిమానుల ఆనందంపై నీళ్లు చల్లింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ రద్దు అయ్యేందుకు కారణమైంది. వర్షం కారణంగా, కేవలం 58 బంతులు మాత్రమే ఆడగలిగారు. ఈ సమయంలో, టీం ఇండియా ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ -శుభ్‌మాన్ గిల్ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. కానీ 10వ ఓవర్‌లో, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. వర్షం ఆగిపోవడానికి గంటన్నర పాటు వేచి ఉన్న తర్వాత కూడా ఆగలేదు. చివరకు చూసిన నిర్వాహకులు మ్యాచ్ రద్దు చేసినట్టు ప్రకటించారు. ఇప్పటికే వర్షం పడుతుందని భావించారు. మ్యాచ్ సకాలంలో ప్రారంభమైనప్పటికీ, ఆరో ఓవర్‌లో వర్షం వచ్చి దాదాపు అరగంట పాటు ఆటను నిలిపివేసింది. ఆ తర్వాత మ్యాచ్‌ను ఒక్కొక్కరికి 18 ఓవర్లకు కుదించారు. వర్షం తర్వాత మ్యాచ్ తిరిగి ప్రారంభమైనప్పుడు, సూర్య, గిల్ దూకుడుగా బ్యాటింగ్ ప్రారంభించారు. ఇద్దరూ ఆస్ట్రేలియన్ బౌలర్లను పూర్తిగా దెబ్బతీశారు, కానీ అకస్మాత్తుగా, 10వ ఓవర్‌లో మళ్ళీ భారీ వర్షం మొదలైంది, మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకుండా నిరోధించింది. వర్షం ప్రారంభమైనప్పుడు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 39 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ 20 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేశాడు. భారత్ కేవలం 9.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది.టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే, భారత బ్యాట్స్ మెన్ తన నిర్ణయం తప్పని నిరూపించుకున్నాడు. అభిషేక్ శర్మ 14 బంతుల్లో 19 పరుగులు చేసి నాలుగు ఫోర్లు బాదాడు. నాథన్ అలెన్ అభిషేక్ ను అవుట్ చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు, శుభ్‌మన్ గిల్ 20 బంతుల్లో అజేయంగా 37 పరుగులు చేశాడు. గిల్ నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ బాదగా, సూర్య మూడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. ఆస్ట్రేలియా తరపున, జోష్ హాజిల్‌వుడ్ 3 ఓవర్లలో 24 పరుగులు ఇచ్చాడు. మాథ్యూ కున్హెమాన్ 2 ఓవర్లలో 22 పరుగులు, మార్కస్ స్టెయిన్స్ 1 ఓవర్లో 10 పరుగులు, నాథన్ ఎల్లిస్ 1.4 ఓవర్లలో 25 పరుగులు ఇచ్చాడు.

## మాస్ జాతరకు తిరుగులేదు

**నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్**




రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీని యర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.

## పరేష్ రావెల్ ది తాజ్ స్టోరీపై కేసు దాఖలు




బాలీవుడ్ నటుడు పరేష్ రావల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వివాదాస్పద చిత్రం 'ది తాజ్ స్టోరీ'. ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా విడుదలని అడ్డుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ చిత్రం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని పిటిషనర్ ఆరోపించారు. అడ్వకేట్ షకీల్ అబ్బాస్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా.. ఇందులో ఆయన సెన్సార్ బోర్డు , కేంద్ర ప్రభుత్వం, చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు పరేష్ రావల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ చిత్రం తాజ్ మహల్ చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే కాకుండా, మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపాడు. అలాగే ఒక ప్రత్యేక రాజకీయ సిద్ధాంతాన్ని ఈ చిత్రం ప్రోత్సహిస్తోందని పిటిషనర్ ఆరోపించారు. ఈ సినిమా విడుదలైతే మత విద్వేషాలకు దారితీసే అవకాశం ఉందని ఇది దేశ లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అబ్బాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు స్పందిస్తూ.. ఈ పిటిషన్‌ను తక్షణమే విచారించడానికి నిరాకరించింది. ఈ అంశాన్ని సాధారణ విచారణలో భాగంగా పరిశీలిస్తామని కోర్టు స్పష్టం చేసింది.

## ఆంధ్రా కింగ్ తాలూకా..అనుకున్న సమయానికి విడుదల

ప్రస్తుతం ఏ సినిమా కూడా ముందు అనుకున్న విధంగా విడుదలకు నోచుకోవడం లేదు. డిసెంబర్ లో రావాల్సిన అడివి శేష్ 'డెకాయిట్'మూవీ ఏకంగా మూడు నెలలకు వాయిదా పడింది. అయితే చిత్రంగా కొన్ని సినిమాలు ఒకటి రెండు రోజుల ముందో, వారం ముందో వచ్చేస్తున్నాయి కూడా. అలా ఆ మధ్య 'లిటిల్ హార్ట్స్' మూవీ ఓ వారం ముందే వచ్చేసింది. మంచి విజయాన్ని అందు కుంది. అలానే ఇప్పుడు రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' కూడా కాస్తంత ముందుగానే వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా మామూలుగా అయితే నవంబర్ 28న విడుదల కావాల్సి ఉంది. సహజంగా విడుదల తేదీకి ఒక రోజు ముందు యు. ఎస్.ఎ.లో ప్రీమియర్స్ వేస్తుంటారు. కానీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీకి అమెరికాలో ప్రీమియర్స్ నవంబర్ 26నే వేసేస్తున్నారు.

## 38ఏళ్ల వయసులో వరల్డ్ రికార్డ్

- వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి రోహిత్
- ఐసీసీ వన్డే క్రికెట్ ర్యాంకింగ్స్ విడుదల

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా వన్డే క్రికెట్ ర్యాంకిం గ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలనం సృష్టించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతడు టీమ్‌ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానానికి చేరుకున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగుల తో బ్యాట్స్‌మెన్‌గా వెనుదిరిగాడు రోహిత్ శర్మ. అయితే రెండో, మూడో మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. 2వ వన్డేలో రోహిత్ శర్మ 73 పరుగులు చేయగా.. ముచ్చటగా మూడో వన్డేలో సెంచరీ చేయడమే కాకుండా 121 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తం సిరీస్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 3 మ్యాచ్‌ల్లో 202 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ గతంలో ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే, ఇప్పుడు అతను మూడో స్థానానికి పడిపోయాడు. గిల్ 745 రేటింగ్ పాయింట్లతో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత, రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి 781 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి అంతగా గుర్తుండిపోయేది కాదు. మూడో వన్డేలో అతను 74 పరుగులు చేసినప్పటికీ.. కోహ్లీ గతంలో వరుసగా రెండు వన్డేల్లో డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐసీసీ ర్యాంకింగ్స్‌పై ప్రభావం చూపింది. కోహ్లీ ఒక స్థానం దిగజారి టాప్-5 కంటే ఇంక దిగిపోయాడు. కోహ్లీ ప్రస్తుతం 745 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నాడు. రోహిత్, విరాట్ సుదీర్ఘ విరామం తర్వాత భారతదేశం తరపున ఆడుతున్నారు. ఇద్దరు అనుభవజ్ఞులు ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609